

కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్

సోమవారం 28, ఆగస్టు 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# కేసీఆర్ పాలనకు నూకలు చెల్లాయి

## కేంద్ర మంత్రి అమిత్ షా

- రైతులకు భరోసా ఇవ్వని బీజేపీ సభ..
- ఊకదంపుడు ఉపన్యాసం అంటూ విమర్శలు





ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

కేసీఆర్ సర్కారు తిరోగమనం ప్రారంభమైందని.. త్వరలో తెలంగాణలో కమలం వికసిస్తుందని కేంద్ర మంత్రి అమిత్ షా అన్నారు. ఖమ్మంలో ఆదివారం నిర్వహించిన 'రైతు గోస- భాజపా భరోసా' భారీ బహిరంగ సభకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఖమ్మం సభలో అమిత్ షా మాట్లాడుతూ... "కేసీఆర్ పాలనకు నూకలు చెల్లాయి. కాంగ్రెస్ సోనియా కుటుంబం కోసం, బీఆర్ఎస్ కల్వకుంట్ల కుటుంబం కోసం చేస్తున్నాయి.

మిగతా 2లో..

# రైతు రాజు కావాలి..

- ఆకట్టుకున్న రైతే రాజు నాటకం
- ముఖ్యఅతిథులుగా హాజరైన ప్రముఖులు ఎంఎస్ఆర్, డా.కావ్య యాలమూడి
- భక్తరామదాసు కళాక్షేత్రంలో భారీగా తరలివచ్చిన ప్రేక్షకులు..







ఖమ్మం కల్చరల్, కెరటం న్యూస్

రైతు రాజు అయినప్పుడే దేశం బాగుంటందనీ, దేశం వెలుపల జవాను, దేశం లోపల కిసాను వీళ్లిద్దరూ లేకపోతే ఏ దేశ ప్రజలు కూడా సుఖ శాంతులతో వర్ధిల్లరని ప్రముఖ కాంట్రాక్టర్ మెగిలి శ్రీనివాసరెడ్డి, ప్రముఖ ఎండో క్రైనాలజిస్ట్ డా.కావ్యచంద్ యాలమూడి అన్నారు. ఖమ్మం భక్తరామ దాసు కళాక్షే త్రంలో ఆదివారం సాయంత్రం నెలనెలా.. వెన్నెల 6వ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన శ్రీనివాసరెడ్డి, డా.కావ్యచంద్ మాట్లాడుతూ నెల నెలా.. వెన్నెల కార్యక్రమంలో ప్రదర్శించే ప్రతి నాటకం ఓ అద్భుత మైన సందేశమేనని అభిప్రాయపడ్డారు. తొలుత అతిథులుగా విచ్చేసిన డా.కావ్యచంద్ యాలమూడి, తదితర అథితులు,

మిగతా 2లో..

# కేసీఆర్ పాలనకు నూకలు చెల్లాయి..







(మొదటిపేజీ తరువాయి..)

భద్రాచలం దక్షిణ అయోధ్యగా పేరుగాంచింది. శ్రీరామనవమికి పాలకులు వస్త్రాలు సమర్పించే సంప్రదాయాన్ని కేసీఆర్ విస్మరించారు. కేసీఆర్ కారు భద్రాచలం వెళ్తుంది కానీ ఆలయం వరకు వెళ్లదు. కేసీఆర్ కారు స్టీరింగ్ ఎంఐఎం నేత ఒవైసీ చేతుల్లో ఉంది. కేసీఆర్ గుర్తు పెట్టుకోండి. ఇక మీ కారు భద్రాచలం వెళ్లాల్సిన అవసరం లేదు. త్వరలోనే బీజేపీ సీఎం భద్రాచలం వెళ్లి స్వామికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. ఎంఐఎం చేతిలో స్టీరింగ్ ఉన్న కారు మనకు కావాలా? తెలంగాణ విమోచనకు పోరాడినా స్వాతంత్ర్య యోధులకు నివాళు లర్పిస్తున్నా. హైదరాబాద్ విముక్తికి 75 ఏళ్లు నిండాయి. తెలంగాణ అమరవీరుల కలలను కేసీఆర్ కల్లలు చేశారు. కేసీఆర్, భాజపా ఏకమవుతాయని ఖర్గే అబద్ధాలు చెబుతున్నారు. కేసీఆర్ పక్కన ఒవైసీ ఉన్నారన్న సంగతి అందరికీ తెలిసిందే. కేసీఆర్, ఒవైసీతో భాజపా కలిసే ప్రసక్తే లేదు. బీజేపీ ఒవైసీతో పాటు వెళ్తుందా? మీరే చెప్పండి. రైతు, దళిత, మహిళా వ్యతిరేక కేసీఆర్ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో సాగనంపాలి" అని అమిత్ షా అన్నారు.

## కేసీఆర్ పాలనలో రైతుల ఆవేదన..: కిషన్ రెడ్డి

కేసీఆర్ పాలనలో వ్యవసాయం దండుగ అనే పరిస్థితి ఏర్పడిందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. వరి వేయవద్దని కేసీఆర్ ప్రభుత్వమే చెబుతోందన్నారు. రైతులకు వ్యవసాయ సబ్సిడీలు, వ్యవసాయ రుణాలు పావలా వడ్డీకి ఇవ్వట్లేదన్నారు. ఎన్నికలకు ముందు తూతూ మంత్రంగా రైతు రుణాలు మాఫీ చేస్తున్నారని విమర్శించారు. కల్తీ సీడ్ బౌల్ గా తెలంగాణ మారే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. తొమ్మిదేళ్లుగా కేసీఆర్ సర్కారు పంటల బీమా పథకం అమలు చేయట్లేదన్నారు. రైతుల ఆత్మహత్యల్లో 75శాతం మంది కౌలురైతులే ఉన్నారని కిషన్ రెడ్డి వెల్లడించారు. కోటి ఎకరాలకు సాగునీరు అందిస్తామన్న కేసీఆర్ హామీ ఏమైందని ప్రశ్నించారు. భాజపాకు అధికారమిస్తే రైతులు సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఖమ్మం గడ్డ నుంచి రైతులకు భరోసా కల్పిస్తున్నామన్నారు. రజాకార్ల సమయంలో హిందువులను ఎలా ఊచకోత కోశారో మనకు తెలుసన్న కిషన్రెడ్డి .. కాంగ్రెస్, భారాస రెండూ కుటుంబ పార్టీలేనని విమర్శించారు. భారాసకు ఓటేస్తే కాంగ్రెస్కు ఓటేసినట్టేనని.. భారాస, కాంగ్రెస్ దేనికి ఓటేసినా మజ్లిస్కు ఓటేసినట్టేనని కిషన్రెడ్డి వ్యాఖ్యానించారు. కాగా ఆదివారం నాటి బీజేపీ సభ అంతగా ఆకట్టుకోలేదని బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులు విమర్శించారు.



# రైతు రాజు కావాలి..










(మొదటిపేజీ తరువాయి..)

నిర్వాహకులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు. అన్నాబత్తుల సుబ్రహ్మణ్యకుమార్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథి శ్రీనివాస్ రెడ్డి, డా.కావ్యచంద్ యాలమూడి మాట్లాడుతూ ఖమ్మం కళాకారులకు గుమ్మం అని తెలిపారు. అనంతరం 6వ వార్షికోత్సవ సంచికను అతి థులు ఆవిష్కరించారు. ఖమ్మం కళా పరిషత్ గౌరవాధ్యక్షుడు వీవీ. అప్పారావు, సీనియర్ రంగస్థల కళాకారుడు పుతుం బాక శ్రీకృష్ణప్రసాద్, అన్నం సేవా ఫౌండేషన్ నిర్వాహ కుడు అన్నం శ్రీనివాసరావులను సత్కరించారు. హైదరాబాద్కు చెందిన కళాంజలి నాట్య మండలి కళాకారులు ప్రదర్శించిన 'రైతే రాజు' నాటిక వీక్షకులను ఆలోచింపజేసింది. పలువురు గాయకులు ఆలపించిన గీతాలు ఆకట్టుకు న్నాయి.

దేశానికి అన్నంపెట్టే రైతులు ఆర్థికంగా నిలదొక్కు కోకపోతే అనర్థాలే ఉంటాయని అన్నారు. అన్నదాతలు దేశంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ, వారి ఆవేదన గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు తిండిపెట్టాలని శ్రమిస్తున్న రైతన్నను పట్టించుకోవడం లేదని పలువురు అతిథులు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విశిష్ట అతిథులు సంక్రాంతి ప్రసాద రావు, డాక్టర్ యాలమూడి కావ్యచంద్, ఖమ్మం కళా పరి షత్ అధ్యక్షుడు నాగబత్తిని రవి, ఆర్చ్ అధ్యక్షుడు మోట మర్రి జగన్మోహన్రావు, ప్రజా నాట్యమండలి అధ్యక్ష, కార్యద ర్శులు నామా లక్ష్మీనారాయణ, వేముల సదానందం, కళాకా రులు పాల్గొన్నారు.




## సకల వైద్య సేవలకు కేరాఫ్

# వై.ప్రసాద్ హాస్పిటల్స్

### మూడున్నర దశాబ్దాలుగా నమ్మకమైన వైద్యసేవలు

### ఖమ్మం గుమ్మంలో హై అడ్వాన్స్‌డ్ సౌకర్యాలుకలిగిన హాస్పిటల్..

- నిపుణులైన వైద్య బృందం డా.వై ప్రసాద్ హాస్పిటల్స్ ప్రత్యేకత
- సేవాభావంతో పేదలకు తక్కువ ఖర్చుకే అధునాతన వైద్యం
- చిన్నారుల నుండి పెద్దల వరకూ అన్ని రకాల వైద్య సేవలు

వనం నాగయ్య, కెరటం న్యూస్

**డా.వై ప్రసాద్** (ఎంఎస్ సర్జన్) ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు చుట్టుపక్కల జిల్లాల్లో పనిచయం అక్కరలేని పేరు. మూడున్నర దశాబ్దాలుగా ఆయన అందిస్తున్న వైద్య సేవలంటే ప్రజలకు అపారమైన నమ్మకం. మీ ఆరోగ్యమే మా ప్రాధాన్యత..నినాదంతో వైద్య రంగంలో మంచి పేరున్న వైద్యునిగా తన కంటూ ఒక ప్రత్యేకత కలిగి ఉన్నారు. డా.వై ప్రసాద్ తన పేరుతో ఖమ్మంలోని సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ఎదురుగా అంబేద్కర్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన అధునాతన వై. ప్రసాద్ హాస్పిటల్స్ సకల వైద్య సౌకర్యాలతో తులతూగుతోంది. చిన్నారులు మొదలుకుని పెద్దల వరకూ అన్ని రకాల హై అడ్వాన్స్ వైద్య సేవలకు కేరాఫ్‌గా నిలుస్తూ తన ప్రస్థానాన్ని మరింత ముందుకు తీసుకెళుతోంది. జనరల్ సర్జరీ, సైకియాట్రీ, మెడిసిన్, పీడియాట్రిక్, ఆర్థోపెడిక్, ఆంకో సర్జరీ, యూరాలజీ, ఓబీ, జ్వైఎస్, డయాగ్నో స్టిక్స్, అనస్తీషియా, కార్డియాలజీ, పాస్లిక్ సర్జరీ, న్యూరో సర్జరీ.. ఇలా అనేక రకాలుగా వైద్య సేవల్లో వై.ప్రసాద్ హాస్పిటల్స్ అగ్రగామిగా దూసుకెళుతూ తన క్షేత్రయాత్రను దిగ్విజయంగా కొనసాగిస్తోంది.

# సకల వైద్య సేవలకు కేరాఫ్

# వై.ప్రసాద్ హాస్పిటల్స్

### సౌకర్యాల్లో అగ్రశ్రేణి హాస్పిటల్..

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రయివేటు వైద్య రంగంలో డా.వై.ప్రసాద్ జనరల్ సర్జన్‌గా తనకంటూ ఒక ప్రత్యేకత కలిగి ఉన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలతో ఆయనకున్న మూడున్నర దశాబ్దాల నమ్మకమైన వైద్య సేవలతో సౌకర్యాల్లో అగ్రశ్రేణి హాస్పిటల్‌గా విరాజిల్లుతోంది. ప్రధానంగా క్యాజువాలిటీ, స్పెషల్ ఐసీయూ కేర్, మెడికల్ ఐసీయూ, ఎఎంసీ, న్యూరో ఐసీయూ, వెంటిలేజర్స్, అడ్వాన్స్ లాపరోస్కోపిక్, హై రిస్క్ కేసులు, మోడ్యులర్ థియేటర్స్, నియోనాటల్, పీడియాట్రిక్ కేర్, లాబోరే టరీ సర్వీసెస్, రేడియాలజీ, ఇమేజింగ్, స్పెషల్ రూములు, డీలక్స్ ఏసీ రూములు, ఫార్మసీ, అంబులెన్స్ ఇలా అనేక రకాల సౌకర్యాల్లో ముందు వరుసలో ఉంది.

### నిపుణులైన వైద్య బృందం డా.వై.ప్రసాద్ హాస్పిటల్స్ ప్రత్యేకత..

మీ ఆరోగ్యమే మా ప్రాధాన్యత అనే ప్రధానమైన నినాదంతో డా.వై.ప్రసాద్ హాస్పిటల్స్ తన సేవా భావాన్ని చాటుకుంటోంది. అందులో భాగంగానే సాధారణ శస్త్ర చికిత్సా విభాగంలో కణుతులు, హైడ్రోసిల్ (వరిబీజం), హెర్నియా (గిలక), పైల్స్ (మొలలు, అర్షమొలలు), హిస్ట్రెక్టమీ (గర్భసంచి తీసివేత) ల్యాపరోస్కోపిక్ ఆపరేషన్లు లేజర్ ద్వారా పైల్స్, ఫిస్టులు, వెరికోస్వెయిన్స్, లివర్, ప్యాంక్రియాస్, గ్యాస్ట్రో మరియు సంబంధిత వ్యాధులకు ప్రత్యేక చికిత్స చేయబడును. థైరాయిడ్ సంబంధిత వ్యాధులకు పరీక్షలు నిర్వహించి, ఆపరేషన్లు తదితర సౌకర్యాలు అందుబాటులో ఉంచారు. సాధారణ వైద్య విభాగానికి సంబంధించి సాధారణ జ్వరాలు, విష జ్వరాలు, బి.పి, షుగర్ వ్యాధిగల వారికి మా హాస్పిటల్‌లో వైద్య సదుపాయము కలదు. కరోనా మరియు వైరల్ జ్వరాలకు ప్రత్యేక చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. న్యూరో విభాగానికి సంబంధించి తలనొప్పి, తలతిరుగుట, ఫిట్స్, పక్షవాతం, వెన్నునొప్పి, సయాటికా, మెదడులో కణితులు, నరాల సమస్యలు, తిమ్మిర్లు, చేతులు వణుకుట, మెదడులో రక్తనాళాలు చిట్లుట, తలకు దెబ్బ, కోమాకేసులు, హ్యాంగింగ్ కేసులు, పాయిజన్ కేసులకు మా హాస్పిటల్ లో ప్రత్యేక వైద్య సదుపాయం ఉంది. న్యూరో సర్జరీ విభాగంలో తలకు దెబ్బ తగులుట, మెదడులో రక్తం గడ్డ కట్టుట, తలలో కణుతులు, వెన్నుపూసలో కణుతులు, వెన్నుపూస విరుగుట, డిస్క్ సమస్యలు, మెదడులో నీరు చేరుట మొదలగు వ్యాధులకు ప్రత్యేక చికిత్సలు అందుబాటులో ఉన్నాయి.

### హైదరాబాద్‌లాంటి నగరాలకు దీటుగా వైద్య సేవలు..


డా.వై. ప్రసాద్ హాస్పిటల్స్‌లో హైదరాబాద్ లాంటి ప్రధాన నగరాలకు దీటుగా వైద్య సేవలు అందుబాటులో ఉంచారు. ముఖ్యంగా కీళ్ళు, ఎముకల విభాగంలో మోకాలు నొప్పి, వెన్నునొప్పి, కీళ్ళు అరుగుదల తదితర సమస్యలకు వైద్యం. మోకాలు మార్పిడి ఆపరేషన్ అవసరమైన వారిని గుర్తించి అతి తక్కువ ఖర్చుతో మోకాలు మార్పిడి (కృత్రిమ కీళ్ళు) జాయింట్ రీప్లేస్మెంట్ ఆపరేషన్లు అందుబాటులో ఉన్నాయి. గుండె వైద్య విభాగంలోనూ డా. వై. ప్రసాద్ హాస్పిటల్స్‌లో గుండెకు సంబంధించిన సమస్యలకు కార్డియాలజీ డాక్టర్‌చే ప్రత్యేక వైద్యం రోగులకు అందుబాటులో ఉంది. యూరాలజీ వైద్య విభాగానికి సంబంధించి తరచు మూత్రవిసర్జన (ముఖ్యముగా రాత్రులు), మూత్రప్రవాహం బలహీనంగా ఉండటం లేదా అంతరాయం కలగటం, అసంపూర్ణమైన మూత్ర విసర్జన అనుభూతి, కిడ్నీలో రాళ్ళు, కీడ్నీ సమస్య లకు వైద్య సదుపాయం ఉంది. గర్భిణులు, స్త్రీ సంబంధిత వ్యాధుల విభాగంలో నిపుణులైన లేడీ డాక్టర్చే స్త్రీ సంబంధ వ్యాధులు, గర్భిణీ స్త్రీలకు సిజేరి యన్ ఆపరేషన్లు సాధారణ కాన్పులు, గర్భిణీ, ఇతర సంబంధిత వ్యాధులకు ప్రత్యేక వైద్య చికిత్సలు ఉన్నాయి. చిన్నపిల్లల విభాగంలో చిన్న పిల్లలలో దగ్గు, జలుబు, జ్వరాలు,



రక్తహీనత, రక్త సంబంధిత వ్యాధులు, పురిటి పిల్లలు, నెలలోపు పిల్లల లో బరువు ఎదుగుదల లోపాలు, పుట్టినప్పుడు ఏడవని శిశు వులకు, చిన్న పిల్లలో షుగర్ మరియు ఫిట్స్కు ప్రత్యేక వైద్య సదుపాయం ఉంది.




### ప్రజల ఆరోగ్యమే మా ప్రాధాన్యత..డా.వై.ప్రసాద్ రావు (ఎంఎస్ జనరల్ సర్జన్)



ప్రజల ఆరోగ్యమే మాకు ముఖ్యం. లాభాపేక్ష కన్నా సేవా భావమే మాకు ప్రధానం. మూడున్నర దశాబ్దాలుగా ప్రజా వైద్యంలో ఉన్నాము. క్యాజువాలిటీ, స్పెషల్ ఐసీయూ కేర్, మెడికల్ ఐసీయూ, ఎఎంసీ, న్యూరో ఐసీయూ, వెంటిలేజర్స్, అడ్వాన్స్ లాపరోస్కోపిక్, హై రిస్క్ కేసులు, మోడ్యులర్ థియేటర్స్, నియోనాటల్, పీడియాట్రిక్ కేర్, లాబోరేటరీ సర్వీసెస్, రేడియాలజీ, ఇమేజింగ్ తదితర విభాగాల్లో సేవలందిస్తున్నాము.

### అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నాం: డా.వై.వెంకట్ ప్రశాంత్ (ఎంఎస్ జనరల్ సర్జన్)

మా హాస్పిటల్స్‌లో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉంచాము. నిపుణులైన వైద్య బృందంతో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటారు. అన్ని విభాగాల్లోనూ అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్నాము. గ్యాస్ట్రో సర్జరీ, నెఫ్రాలజీ, డయాలసిస్ విభాగాలతో అన్ని రకాల వైద్య సేవలతో తులతూగుతున్న అగ్రశ్రేణి హాస్పిటల్‌గా డా.వై.ప్రసాద్ హాస్పిటల్స్ ఖమ్మంలో ప్రత్యేకత కలిగి ఉంది.

